31 YEARS

www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G.VENU GOPAL SHARMA


ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది అడ్రస్సుకు తెలుపగలరు

ప్రజాదర్బార్ కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040 - 27201814, 9440391525
Email: prajadarbar94@gmail.com

సంపుటి : 31, సంచిక : 42 | హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం | MONDAY, 26 MAY 2025 | పేజీలు : 12+8, వెల : రూ.4.00



## మహారాష్ట్రను చేరుకున్న నైరుతి రుతుపవనాలు : ఐఎండి

**న్యూఢిల్లీ, ప్రజాదర్బార్ :**
నైరుతి రుతుపవనాలు మహారాష్ట్రను చేరుకున్నాయని, రాబోయే రెండు మూడురోజుల్లో ముంబయి సహా మరికొన్ని ప్రాంతాలకు విస్తరిస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండి) ఆదివారం తెలిపింది. రుతుపవనాలు ఆదివారం అరేబియా మహాసముద్రం, కర్ణాటక, గోవా, మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాలు, ఉత్తర బంగాళాఖాతం మరియు మిజోరంలోని కొన్ని ప్రాంతాలు, మణిపూర్, నాగాలాండ్‌లలోని కొన్ని ప్రాంతాలకు విస్తరించాయని ఐఎండి పేర్కొంది. రాబోయే మూడు రోజుల్లో మధ్య అరేబియా సముద్రంలోని మరికొన్ని ప్రాంతాలు, ముంబయితో సహా మహారాష్ట్రలోని మరికొన్ని ప్రాంతాలు, బెంగళూరుతో పాటు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలు, తమిళనాడులోని మిగిలిన ప్రాంతాలు, పశ్చిమ-మధ్యమరియు ఉత్తర బంగాళాఖాతంలోని మరిన్ని ప్రాంతాలు, ఈశాన్యరాష్ట్రాల్లోని మరికొన్ని ప్రాంతాలకు తుఫాను ముంచుకువచ్చేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని వెల్లడించింది. రుతుపవనాలు ఉత్తరాదిన దేవ్‌గడ్, బెలగావి, హావేరి, మాండ్య, ధర్మపురి, చెన్నై, ఐజ్వాల్, కొహిమా గుండా పయనిస్తున్నాయని తెలిపింది. ...(మిగతా 4లో)

# కొచ్చి తీరంలో లిబియా నౌక మునక..

### ఓడలోని కంటైనర్లలో ప్రమాదకర రసాయనాలు

### సాగర జలాల కలుషితంపై ఆందోళన.. తీరంలో హై అలర్ట్..

**కొచ్చి :** లైబీరియా నౌక ఒకటి కొచ్చి తీరంలో ప్రమాదానికి గురైంది. ఈ భారీ నౌక కేరళ సముద్ర తీరానికి 38 నాటికల్ మైళ్ల దూరంలో శనివారం మునిగింది. ఈ విషయాన్ని ఇండియన్ కోస్ట్ గార్డ్ (ఐసీజీ) ప్రకటించింది. నౌకలో మొత్తం 640 కంటైనర్లు ఉండగా, వాటిలో 13 కంటైనర్లలో ప్రమాదకరమైన రసాయనాలు, 12 కంటైనర్లలో కాల్షియం కార్బైడ్, మిగతా వాటిలో 84.44 మెట్రిక్ టన్నుల డీజిల్, 367 మెట్రిక్ టన్నుల ఫర్నేస్ ఆయిల్ ఉన్నట్లు పేర్కొంది. రసాయనాలు లీకైతే సముద్ర జలాలు కలుషితమయ్యే ప్రమాదముందని అధికారులు ఆందోళన వ్యక్తంచేశారు. తీరంలో హైఅలర్ట్ ప్రకటించారు. కంటైనర్లను, అందులోనుంచి బయటకొచ్చిన ...(మిగతా 4లో)





## హైదరాబాద్‌కి విశిష్ట అతిథులు

**హైదరాబాద్, ప్రజాదర్బార్ :** మధ్య - పశ్చిమ ఆఫ్రికా దేశాల నుండి వచ్చిన విదేశీ మీడియా ప్రతినిధులు ఈ రోజు రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి (RGIA) చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రతినిధులు హైదరాబాద్ నగరంలోని పలు ప్రముఖ ప్రదేశాలను సందర్శించనున్నారు. దాంతో పాటు భారతీయ హస్తకళలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చిన పోచంపల్లి గ్రామాన్ని సందర్శించనున్నారు.




## ఐదు అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికల షెడ్యూల్ విడుదల

**న్యూఢిల్లీ, ప్రజాదర్బార్ :**
నాలుగురాష్ట్రాల్లోని ఐదు అసెంబ్లీ స్థానాలకు భారత ఎన్నికల కమిషన్ (ఇసిఐ) ఆదివారం ఉప ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. గుజరాత్, కేరళ, పంజాబ్ మరియు పశ్చిమబెంగాల్‌లోని ఐదు నియోజకవర్గాలకు జూన్ 19న పోలింగ్ జరగనుంది. జూన్ 23న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు ఇసి ప్రకటించింది. ఉప ఎన్నికలు జరగనున్న ఐదు నియోజకవర్గాల్లో రెండు గుజరాత్‌లోనే ఉన్నాయి. కాడి (రిజర్వ్ సీటు), విశావదర్‌లతో పాటు కేరళలోని నిలంబూర్, పంజాబ్‌లో లూథియానా వెస్ట్, పశ్చిమబెంగాల్‌లోని కాలిగంజ్ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నట్లు ఇసిఐ ఆదివారం తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. గెజిట్ నోటిఫికేషన్ మే 26న విడుదల చేయన్నుట్లు తెలిపింది. నామినేషన్ల దాఖలు చేయడానికి చివరి తేదీ జూన్ 2, మరియు నామినేషన్ల పరిశీలన తేదీ జూన్ 3. నామినేషన్ల ఉపసంహరణకు చివరితేదీ జూన్ 5.

## కోదాడ మార్కెట్ సర్వతోముఖ అభివృద్ధికి కృషి

### మంత్రులు తుమ్మల, ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి



కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ తో మార్కెట్ అభివృద్ధిపై కోదాడ చైర్ పర్సన్,పాలకవర్గ సభ్యులతో హైదరాబాదులో భారీ నీటిపారుదల శాఖ మంత్రి నివాసంలో మంత్రి ఉత్తమ్ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిల సమక్షంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కోదాడ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం ఎన్ని నిధులైన మంజూరు చేస్తానని

**కోదాడ,మే 25 (ప్రజాదర్బార్):**
రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా అన్ని అంగులు కొత్త టెక్నాలజీతో కోదాడ వ్యవసాయ మార్కెట్‌ను అభివృద్ధి చేస్తామని భారీ నీటిపారుల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,కోదాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి అన్నారు. ఆదివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. మరొక చోట అనువైన ప్రాంతంలో ప్రత్యేకంగా పశువుల సంత ఏర్పాటుకు స్థలం కేటాయిస్తామని మంత్రులు తెలిపారు. మార్కెట్ అభివృద్ధి తో పాటు రైతులకు పొలాలకు వెళ్లే దారులుకు మట్టి రోడ్లు మంజూరు చేయాలని పొలాలకు రైతులు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు ...(మిగతా 4లో)



## ఈనెల 27న నిరాహార దీక్షను జయప్రదం చేయండి

**యాదాద్రి (మే 25) వలిగొండ ప్రజాదర్భార్ న్యూస్:**
రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం త్యాగాలు చేసిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఈనెల 27న ఇందిరాపార్కు దగ్గర తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 9 గంటలకు నిర్వహించే నిరాహార దీక్షను జయప్రదం చేయాలని టీజేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన వాళ్ళం మన హక్కుల కోసం కొట్లాడలేమా అని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం జూన్ రెండు లోపు ఉద్యమకాల సంక్షేమ ...(మిగతా 4లో)

## తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్ట్ మునీర్ కన్నుమూత





**హైదరాబాద్, ప్రజాదర్బార్ :**
తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్ట్ ఎండీ మునీర్ కన్నుమూశారు. గత కొంతకాలంగా క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆయన గచ్చిబౌలిలోని ఒమెగా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత తుదిశ్వాస విడిచారు. గతంలో సింగరేణిలో పనిచేసిన ఆయన వీఆర్ఎస్ తీసుకున్నారు. దశాబ్దాల పాటు జర్నలిస్టుగా పనిచేశారు. తెలంగాణ ఉద్యమంలో భాగంగా చేపట్టిన సకల జనుల సమ్మెలో సింగరేణి జేఏసీకి కన్వీనర్‌గా వ్యవహరించారు.

## విలీన గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



### అందరికీ అందుబాటులో ఉంటా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వరంగల్ ప్రజాదర్బార్ మే 25:**
గ్రేటర్ వరంగల్ నగరంలో విలీన గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సాధించినట్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు అన్నారు. ఆదివారం గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని ఎస్సార్ నగర్, ఎన్టీఆర్ నగర్ లలో సుమారు రూ.70 లక్షల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే నాగరాజు ప్రారంభించారు. అనంతరం ఎన్టీఆర్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ తనకు ఓటు వేసి గెలిపించిన ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తానన్నారు. 14వ డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులకు వారి వారి అర్హతను బట్టి ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఎన్టీఆర్ నగర్ లో స్మశాన వాటిక అభివృద్ధికి, కమిటీ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ...(మిగతా 4లో)

## మోడీ పాలన ఈ దేశానికి అత్యంత ప్రమాదకరం..!

### రాజకీయ తరగతులు ప్రారంభంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్



**మరిపెడ ప్రజా దర్బార్ మే 25:-**
నియంత పాలన కొనసాగిస్తున్న నరేంద్ర మోడీ ఈ దేశానికి అత్యంత ప్రమాదకరంగా తయారయ్యారని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మహబూబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక కనకదుర్గ ఫంక్షన్ హాల్ లో ఐదు రోజులపాటు జరగనున్న రాజకీయ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. అంతకుముందు అరుణ ప్రతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. అమరవీరులకు జోహార్లు అర్పించారు. అనంతరం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య అధ్యక్షతన ప్రారంభమైన సభకు సాదుల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ సౌరభౌమ అధికారాన్ని నియంతృతంగా ప్రధాని నరేంద్ర మోడీ వాడుకుంటున్నారని విమర్శించారు. బిజెపి ఆర్ఎస్ఎస్ కనుసైగల్లో ...(మిగతా 4లో)

# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాల కార్మికుల బాలా కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కొరకు చటలను బలో ఇంకా పేతం చేయాలి
- హెూటల్లో ఇటుక బట్టీల్లో ఐస్ క్రీమ్ పార్లర్‌లో కిరాణం షాపుల్లో బాల కార్మికులు పనిచేస్తుంటే యజమాని పై కఠిన చర్యలు విధించాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాళ్ల నిరంజన్



**మే 25 ప్రజాదర్బార్ నాగర్ కర్నూల్.... న్యూస్...1**

విద్య నా హక్కు బాల కార్మిక వ్యవస్థను అంతము చేద్దాం అనే నినాదంతో ముందుకు పోవాలని తెలిపారు. దేశం అభివృద్ధి చెందాలంటే నేటి విద్యార్థులే రేపటి పౌరులుగా, నవ నిర్మాణ శక్తులుగా తయారు కావాలని సూచించారు. బాలలు పనిచేయకండి పలక బలపం పట్టండి అని చిన్నారులను వేడుకున్నారు రాష్ట్ర ప్రభుత్వం బాల కార్మిక వ్యవస్థను రూపుమాపేందుకు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు బాలలకు స్వేచ్ఛగా ఉండే వాతావరణం కల్పించాలన్నారు బాలలు బడిలో ఉండాలని పెద్దలు పనిలో ఉండాలని తెలిపారు ఇటుక బట్టీలలో హెూటల్లులలో ఐస్ క్రీమ్ ఫ్యాక్టరీలలో బాలలచే పని చేయించుకుంటే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు బాలల ప్రగతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కొరకు చట్టాలను ఇంకా బలోపేతం చేయాలని ఆయన కోరారు నేటి బాలలే రేపటి దేశ సంపదని గుర్తు చేశారు దేశానికి స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఇంకా బాల కార్మిక వ్యవస్థ ఉండటం చాలా బాధాకరమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాళ్ళ నిరంజన్ ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు.

# పొలాల్లో చలాకీ

## వానకాలం పంటకు రైతుల శ్రమ మొదలైంది

**రోహిణి కార్తి వచ్చిందంటే చాలు - రైతు చేతిలో ఊసులు మారిన మట్టి**

**పల్లె పరిమళం పుట్టిన రోజు ఇదే - సాగు కాలం ముంచుకొస్తున్న వేళ**

**రైతుల ఉత్సాహం తారస్థాయికి**



**కొందుర్గు మే 25(ప్రజాదర్బార్):-**

తెలంగాణ రైతులు మరోసారి సాగు పనుల్లో నిమగ్నమయ్యారు. వానకాలం ప్రారంభసంకేతాలను తెలియజేసే రోహిణి కార్తి, మృగశిర కార్తి రాగానే వ్యవసాయ రంగంలో చైతన్యం కనిపిస్తుంది. భూమిని సాగుకు సిద్ధం చేయడంలో రైతులు బిజీగా ఉన్నారు. వానలు పడే సూచనలతో గిట్టుబాటు ధర ఆశతో రైతులు తమ పొలాల్లోకి దిగిపోయారు. చిన్న సన్నకారు రైతులు సంప్రదాయ పద్ధతిలో ఎద్దులు ద్వారా నేలను చీల్చుతుండగా, పెద్ద రైతులు ఆధునిక పద్ధతులను అనుసరిస్తూ ట్రాక్టర్లతో నేలను సేద్యం చేయడంలో నిమగ్నమయ్యారు. పచ్చటి పొలాలు, మట్టి మోగుతున్న చప్పట్లు, ఎద్దుల గర్జనలు, ట్రాక్టర్ మోటార్ల మోగుడుఇవి అన్నీ కలసి ఈ కాలానికి ప్రత్యేక మాధుర్యాన్ని ఇస్తున్నాయి. ప్రతి ఎకరా పంట మీద రైతుల ఆశలు, కుటుంబాల భవిష్యత్తు ఆధారపడి ఉంది. విత్తనాలు సిద్ధం, ఎరువులు కొనుగోలు, సాగునీటి సదుపాయాల కోసం రైతులు ముందస్తు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. గత సంవత్సరాల అనుభవంతో పాటు నూతన ప్రభుత్వం పట్ల ఉన్న విశ్వాసం ఈ ఏడాది రైతుల్లో ధైర్యాన్ని నింపుతోంది. ముఖ్యంగా వానల పట్ల ఆశాజనకంగా ఉన్న రైతులు రాబోయే వానకాలం పంటలపై మంచి ఫలితాలు ఆశిస్తున్నారు. విద్యుత్ సరఫరా, రైతు బంధు, రైతు భీమా, ఇన్‌పుట్ సబ్సిడీలు వంటి పథకాలు సమయానికి అందితే, ఈ వానకాలం పంట సీజన్ రైతులకు ఎంతో ఉపశమనాన్ని అందించగలదని వారు అభిప్రాయపడుతున్నారు. ముందుగా వేసే విత్తనమే పంట విజయానికి బీజం అనే నానుడిని నిజం చేస్తూ, రైతులు నిత్యం పొలాల్లో చెమటలు చిందిస్తున్నారు. ఇది కేవలం రైతుల కృషి మాత్రమే కాదు, ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పునాది వేసే కృషి అని రైతులు చెబుతున్నారు.

# జీలుగు విత్తనాలు లభ్యం..

**ప్రజాదర్బార్ చొప్పదండి:**

ఖరీఫ్ సీజన్ కు సంబంధించి వర్షాకాలం రైతులకు జీలుగ విత్తనాలు చొప్పదండి ప్యాక్స్ లో అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ తెలియజేశారు .30 కిలో ల బస్తా 2317.50 చెల్లించి ఆధార్ కార్డ్ వ్యవసాయ పాస్బుక్ జిరాక్స్ ను తప్పనిసరిగా పిఏసిఎస్ చొప్పదండి అంద చేయాలని ఒక 30.కిలో బస్తా ఒక హెక్టార్ అంటే రెండు నర ఎకరాలకు వాడుకోవచ్చని తెలియజేశారు. జీలుగు విత్తనాలు ఒక్కకో నత్రజని స్థాపనతో పాటు భూమికి ఎరువుగా కూడా ఉపయోగపడుతుందని కావున కావాల్సిన రైతులు చొప్పదండి పిఏసిఎస్ లో సంప్రదించాలని వ్యవసాయ అధికారి కోరారు.

# రోహిణి కార్తె ప్రారంభం

## ఈసారి ఎండల తీవ్రత ఎలా ఉండబోతోంది ..?

**ప్రజాదర్బార్, మానకొండూరు, ఆర్ సి**

సాధారణంగా రోహిణి కార్తె వచ్చిందంటే "రోకండ్లు పగిలే ఎండలు" ఉంటాయని మనందరికీ తెలిసిందే. ఉగాది నుంచే ఎండల తీవ్రత క్రమంగా పెరుగుతూ, ఎండాకాలం చివరి కార్తె అయిన రోహిణిలో తారాస్థాయికి చేరుకుంటుంది. అయితే, ఈ సంవత్సరం రుతుపవనాల ప్రభావం వల్ల రోహిణి కార్తె ప్రభావం ప్రజలపై పెద్దగా ఉండకపోవచ్చని అంచనా.

రోహిణి కార్తె: మే 25 నుండి జూన్ 8 వరకు ఈ సంవత్సరం రోహిణి కార్తె మే 25న ప్రారంభమై జూన్ 8 వరకు కొనసాగుతుంది. ఈ పదిహేను రోజుల పాటు అధిక వేడి గాలులు, ఎండ తీవ్రతలు, అగ్ని ప్రమాదాలు, ఉక్కపోతలు ఉండే అవకాశం ఉంది.ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం ఎండ తీవ్రత వల్ల శరీరం త్వరగా అలసిపోతుంది. కాబట్టి, ఆరోగ్యం పట్ల తగిన శ్రద్ధ తీసుకోవడం చాలా ముఖ్యం.

**ఎక్కువగా ద్రవాలు తీసుకోండి:** మట్టికుండ నీళ్ళు, మజ్జిగ, పండ్ల రసాలు, కొబ్బరినీళు ్ళ, నిమ్మరసం, రాగి జావ, ఫలుదా వంటివి ఎక్కువగా తాగడం వల్ల శరీరం డీహైడ్రేట్ అవ్వకుండా ఉంటుంది.

**మసాలా, వేపుళ్లకు దూరంగా ఉండండి:** మసాలాకు సంబంధించిన ఆహార పదార్థాలు, వేపుళ్లు, పచ్చళ్లు, ఎక్కువ నూనె కలిగిన ఆహార పదార్థాలు తినకుండా ఉండటం మంచిది.

**రెండు పూటలా స్నానం చేయండి:** నీటి సౌకర్యఉన్నవారు తప్పకుండా రెండు పూటలా స్నానం చేయండి. కాటన్ దుస్తులు ధరించండి. అన్ని వయస్సుల వారు ఎక్కువగా తెల్లని లేదా లేత రంగు కాటన్ దుస్తులు ధరించడం వల్ల ఉష్ణ తాపం నుండి ఉపశమనం లభిస్తుంది. ముదురు రంగు దుస్తులకు దూరంగా ఉండటం ఉత్తమం. చిన్నపిల్లల విషయంలో జాగ్రత్త,చిన్నపిల్లల విషయంలో వారి ఇంటి ఉష్ణోగ్రతను బట్టి తడి గుడ్డతో తుడిచి బట్టలు మార్చండి. మానవత్వం చాటుకుందాం ఈ వేసవిలో మనతో పాటు ఇతర జీవుల గురించి కూడా ఆలోచించాలి.పశు, పక్ష్యాదులకు నీటిని అందించండి: మీరు నివసించే చోట పశు, పక్ష్యాదులకు తాగడానికి నీటిని ఏర్పాటు చేయండి.




**బాటసారులకు సహాయం చేయండి:** బాటసారులు ఎవరైనా దాహంతో ఉన్నప్పుడు, వారు అడగకపోయినా వారికి చల్లటి నీటిని అందించండి.

ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం వల్ల గ్రహ బాధలు నివారణకు మార్గమై కొంత ఉపశమనం లభిస్తుంది. అంతేకాకుండా, మీకు, మీ కుటుంబ సభ్యులకు పుణ్యఫలం దక్కి అంతా మంచి జరుగుతుంది.

మీ... శ్రేయోభిలాషి..
ఐసీఐ లక్ష్యం క్లబ్ కరీంనగర్ ప్రెసిడెంట్,
ఇంటర్ నేషనల్ సర్టిఫైడ్ స్పీకర్ & ట్రైనర్,
అంజయ్య దాసరి, జర్నలిస్ట్, (MA)
సోషియాలాజి.

# పుష్కరాలకు భక్తజన సందోహం



**11వ భారీగా తరలివచ్చిన భక్తులు**

**ట్రాఫిక్ జాబ్ ను క్లీయర్ చేస్తున్న అధికారులు**



**భూపాలపల్లి ప్రజాదర్బార్ ప్రతినిధి మే 25.**

సరస్వతి పుష్కరాలకు 11వ రోజు - భక్త జనసందోహంతో కాళేశ్వరం క్షేత్రం ఉత్సాహవంతంగా మారింది. సరస్వతి నదీ పుష్కరోత్సవాలు 11వ రోజు కూడా అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. తెల్లవారుజామున నుండే భక్తుల రద్దీ పెరిగి, పెద్ద ఎత్తున భక్తులు కాళేశ్వరం చేరుకుంటూ పుష్కర స్నానాలను ఆచరిస్తున్నారు. త్రివేణి సంగమం నదీతీరంలో పవిత్ర పుణ్య స్నానాలు చేసి, భక్తులు స్వామి వారి దర్శనానికి దేవాలయానికి చేరుకుంటున్నారు. స్నానానంతరం భక్తులు కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవాలయానికి చేరుకుని దైవదర్శనం చేసుకున్నారు. దేవస్థానం అధికారులు, జిల్లా యంత్రాంగం పుష్కర ఏర్పాట్లను, దర్శనానికి అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఏర్పాట్లుపై అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నారు. నిర్వహిస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం ఘాట్



వద్ద బట్టలు మార్చుకునే గదులు, మంచినీరు, ప్రాథమిక చికిత్సా కేంద్రాలు, పోలీసు సహాయం, అపరిశుభ్రత నివారణకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయబడ్డాయి. తాత్కాలిక బస్ స్టాండ్ నుండి సరస్వతి ఘాట్ వరకు, అక్కడి నుండి దేవాలయం సమీపం వరకు ఆర్టీసీ, సింగరేణి ఉచిత షటిల్ బస్సులు ఏర్పాటు ద్వారా భక్తులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించారు. పరిశుభ్రత, భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణపై జిల్లా కలెక్టర్ నిత్యం సమీక్ష నిర్వహిస్తున్నారు. పుష్కర సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు, వైదిక కార్యక్రమాలు, సాయంత్రం సరస్వతి నవరత్న మాలా హారతి, సాంస్కృతిక భక్తి ప్రదర్శనలు నిర్వహించబడుతున్నాయి. ప్రజలు పుష్కరాలను ఆచార సంప్రదాయాలకు తగ్గట్టు నిర్వహిస్తూ, నిబంధనలు పాటిస్తూ పాల్గొనాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. తెల్లవారుజాము నుండే భక్తుల రద్దీ.స్నానానంతరం కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దర్శనం. అధికారులు సమర్థవంతమైన ఏర్పాట్లు. శుభ్రత, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ. అన్నదానాలు, వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

# గుండెపోటుకు గురై కాంగ్రెస్ నాయకుడు మృతి



**నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**అమ్మ ఫౌండేషన్ చైర్మెన్ మల్లు నందిని విక్రమార్క**

**మధిర, మే -14: ప్రజా దర్బార్ ప్రతినిధి**

మధిర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మధిర మండల SC సెల్ అధ్యక్షులు ధారా బాలరాజు (52) ఆదివారం ఉదయం గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. ఆదివారం ఉదయం ద్విచక్ర వాహనం పై ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో బండిమీద నుంచి కింద పడినట్లు సమాచారం. దీనిని గమనించిన స్థానికులు, కుటుంబ సభ్యులు హుటాహుటిన మధిరలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు తెలిసింది. ఆత్కూరు గ్రామంలో ఆర్ఎంపీ వైద్యునిగా జీవన ప్రస్థానాన్ని ప్రారంభించిన దారా బాలరాజు సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. తొలుత మాజీ కేంద్ర మంత్రి ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి అనుచరునిగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన ఈయన ఆ తర్వాత 2009 నుండి మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు ముఖ్య అనుచరులుగా కొనసాగుతున్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీలో పదవి చేపట్టిన ఎస్సీ సెల్ మండల బాధ్యతలు నేటి వరకు ఆయనే కొనసాగిస్తుండడం తెలిసిందే. డిప్యూటీ సీఎం అనుచరునిగా కోట్ల రూపాయల నిధులతో ఆత్కూరు గ్రామ అభివృద్ధిలో, పార్టీ విస్తరణలో ప్రజా సంక్షేమ పథకాల అమల్లో నాయకునిగా ప్రజల మధ్య ప్రతినిధిగా తనకంటూ ప్రత్యేకతను సాధించుకున్నారు. మధిర మండలంలో జరిగే పార్టీ కార్యకలాపాలలో తాను పాల్గొంటూ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులలో ఒకనిగా తన స్థానాన్ని పదిల పరుచుకున్నారు. దారా బాలరాజు మృతి చెందాడన్న వార్త కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఆత్కూరు గ్రామంలో ఆయన కుటుంబంలో విషాదఛాయలు నింపాయి. ఈయనకు భార్య ఇరువురు కుమారులు ఉన్నారు.

**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన డిప్యూటీ సీఎం**

ఎస్సీ సెల్ అధ్యక్షుడు ధారా బాలరాజు ఆకస్మిక మృతి పట్ల డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, సతీమణి మల్లు నందిని దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ విషయం పై కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడిన వారు మధ్యాహ్నంలోగా మధిరకు రానున్నట్లు సమాచారం.

**కాంగ్రెస్ పార్టీ సంతాపం..**

దారా బాలరాజు ఆకస్మిక మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు. మండల పట్టణ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మిరియాల వెంకట రమణ గుప్తా, వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నిడమానూరు వంశీ, మాజీ జెడ్పీటీసీ సూరం శెట్టి నాగభూషణం, కర్నాటి రామారావు, పాటిబండ్లసత్యంబాబు, అద్దంకి రవి, మల్లాది వాసు, రంగా హనుమంతరావు లతో పాటు పలువురు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. అలాగే పార్టీకి చెందిన నాయకులు శీలం వెంకటరెడ్డి, మిరియాల కాశి, తలుపుల వెంకటేశ్వర్లు, మైలవరపు చక్రి, కొన దనికుమార్, మునుగోటి వెంకటేశ్వర్లు, అనిల్ కుమార్ నెహ్రూ, కరివేద సుధాకర్ తో పాటు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు గ్రామస్తులు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించిన వారిలో ఉన్నారు. ఆత్కూరు గ్రామంలో ఆయన నివాసం వద్ద విషాద ఛాయలు నెలకొన్నాయి.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
SATURDAY, 24 MAY 2025

# కాళేశ్వరం ముక్తేశ్వరుని దర్శించుకున్న రాష్ట్ర గవర్నర్

### గవర్నర్‌కు స్వాగతం పలికిన మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు


### ప్రత్యేక పూజలు చేసిన గవర్నర్ దంపతులు





**భూపాలపల్లి ప్రజాదర్బార్ ప్రతినిధి మే 25**

కాళేశ్వరంలోని సరస్వతి ఘాట్ లో ఆదివారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దంపతులు పుష్కర స్నానమాచరించి శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనం, ప్రత్యేక పూజలు త్రివేణి సంగమంలో పుష్కర స్నానాన్ని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దంపతులు సరస్వతి ఘాట్‌లో శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం సరస్వతి ఏక శిలా విగ్రహాన్ని దర్శించుకున్నారు. హైదరాబాద్ నుండి ఉదయం 11.02 గంటలకు హెలికాప్టర్ ద్వారా కాళేశ్వరం చేరుకున్న గవర్నర్ దంపతులకు రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే పుష్ప గుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. పుష్కర స్నానానంతరం గవర్నర్ దంపతులు శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న గవర్నర్ దంపతులకు దేవాదాయ శాఖ డైరెక్టర్ వెంకట్ రావు స్వాగతం పలికారు. ఆలయ పూజారులు పరివట్టం, పూర్ణ కుంభం, మంగళ వాయిద్యాలతో స్వాగతం తెలిపారు. గవర్నర్ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూజారులు గవర్నర్ దంపతులకు ఆశీర్వచనం అందించి, శ్వేత వస్త్రం, లడ్డు ప్రసాదం, చక్కెర పొంగలి మరియు అమ్మవారి జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా.రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ప్రతి రోజు సాయంత్రం నిర్వహిస్తున్న సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పుష్కర ఏర్పాట్లను గవర్నర్ పరిశీలించి అధికారులను అభినందించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేసిన ఏర్పాట్లు ప్రశంసనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ గత 11 రోజుల నుండి పుష్కరాలు వైభవంగా జరుగుతున్నాయని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలు పుష్కర స్నానాలు ఆచరించాలని ఈ సందర్భంగా గవర్నర్ సూచించారు.



# రైతు భరోసా ఎన్ని ఎకరాల వరకు ఇస్తారో స్పష్టం చేయాలి

### బి.విజయసారథి సిపిఐ జిల్లా కార్యదర్శి




**మరిపెడ ప్రజా దర్బార్ మే 25 :-**

రైతు భరోసా పథకం ఎన్ని ఎకరాల రైతులకు ఇస్తారో తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేయాల్సిన అవసరం ఉన్నదని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి డిమాండ్ చేశారు. సిపిఐ మరిపెడ మండల ఐదవ మహాసభ ఒంటికొమ్ము లక్ష్మారెడ్డి ఫంక్షన్ హాల్ లో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, మరిపెడ డివిజన్ ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి అరుణ పతాకాన్ని ఎగరవేయగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న విజయ సారథి మాట్లాడుతూ రబి సీజన్ అయిపోయి ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాబోతున్న ఇప్పటికీ నాలుగు ఎకరాల లోపు రైతాంగానికి రైతు భరోసా అందించారని మిగతా రైతుల పరిస్థితి ఏంటో, ఎన్ని ఎకరాల వరకు ఇస్తారో స్పష్టమైన విధానాన్ని ప్రకటించటక పోవడంతో రైతుల్లో గందరగోళ పరిస్థితి ఏర్పడ్డదని అన్నారు. కొత్త రేషన్ కార్డ్స్ జారీ ప్రక్రియ, అర్హత గల వృద్ధులు ,వితంతువులు, వికలాంగులకు కొత్తగా పెన్షన్ లు అందించాలని, ఇందిరమ్మ ఇళ్లలో ఉన్న గందరగోళాన్ని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు మండల కార్యదర్శిగా మారగాని బాలకృష్ణను, సహాయ కార్యదర్శిగా అబ్దుల్ రషీద్ ను మరో ఏడుగురితో నూతన మండల సమితిని మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కరణం రాజన్న, మల్లెపాక యాకన్న,పగిళ్ళఅంజయ్య అక్కినపల్లి రాములు, పాక వెంకన్న, తిప్పర్తి సైదులు, పానుబోతు వెంకన్న, మధు, లింగయ్య, రేగ నరసయ్య, గంట వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పేదల కల సాకారానికి ఇందిరమ్మ ఇండ్ల భరోసా

### పెట్టుబడి లేని నిరుపేదలకు ఎస్ హెచ్ జీ ల నుంచి రుణం మంజూరు : కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

### ముస్తాబాద్ మండలంలో 491 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉత్తర్వులు పంపిణీ చేసిన కలెక్టర్





**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్, మే 25, ప్రజాదర్బార్ ప్రతినిది:**

పేదవారి సొంత ఇంటి కల సాకారానికి ఇందిరమ్మ ఇండ్ల పథకం భరోసా నిలుస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఆదివారం రెండో విడత క్రింద 491 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉత్తర్వులు ముస్తాబాద్ లో కలెక్టర్, కే కే మహేందర్ రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ఇంటి స్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 3500 ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ముస్తాబాద్ మండలంలో 491 మంది లబ్ధిదారులను పారదర్శకంగా అర్హులుగా ఎంపిక చేసి ఉత్తర్వులు పంపిణీ చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని, 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం చేసుకోవాలని స్పష్టం చేశారు. 4 దశలో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు,ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు.

**ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం**

ప్రభుత్వం అందించే సహాయం గురించి ఏ అధికారి లేదా దళారి నుంచి పైరవి వంటి చేయాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడిగితే ఫోన్ చేయాలని సూచించారు. ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, ఎవరికి ఒక రూపాయి ఇవ్వడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, ఇసుక మండల కేంద్రాలలో అందుబాటులో పెడతామని తెలిపారు. ఇంటి నిర్మాణానికి ఒక్కో దశలో అవసరమైన ఇసుక కోసం సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి తమ తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇసుక ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. రవాణా ఛార్జీలు చెల్లించాలని కలెక్టర్ సూచించారు. 30 రోజుల లోగా నిర్మాణ పనులను లబ్ధిదారులు ప్రారంభించని పక్షంలో మంజూరు చేసిన ఇండ్లు రద్దు అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. నిరుపేదలకు పెట్టుబడి లేని పక్షంలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందిస్తామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ తలారి రాణి, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, పిడి హౌసింగ్ శంకర్, డి ఆర్ డి ఓ శేషాద్రి, ఎంపీడీఓ బీరయ్య, తహసీల్దార్ సురేష్, సంబంధిత అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు ప్రభుత్వం వైద్య సదుపాయాన్ని కల్పిస్తుంది



**ప్రజాదర్బార్ ప్రతినిధి 25**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని పధిర గ్రామంలో ఆదివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాన్ని ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోగ్య శ్రీ కింద పేద ప్రజలకు ఐదు లక్షల రూపాయల వరకు ఉన్న ఉచిత వైద్య సదుపాయాన్ని 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు అంతేకాకుండా అత్యవసరంగా చికిత్స అవసరమైతే నిమ్స్ ఆసుపత్రిలో ఆపరేషన్లకు ప్రభుత్వం ఎల్ఓసి లను కూడా అందిస్తుందన్నారు సంబంధిత ఆసుపత్రులలో వైద్యం చేయించుకున్న తర్వాత బిల్లులు ఉంటే వాటిని సీఎం రిలీఫ్ ఫండ్ కింద దరఖాస్తు చేసుకోవాలన్నారు ఈ మధ్యకాలంలో చాలామందికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఆయా గ్రామాలలో చెక్కులను పంపిణీ చేస్తున్నామని అన్నారు ప్రభుత్వ ఆసుపత్రులలో సిబ్బందికి కొరత లేకుండా పూర్తిస్థాయిలో డాక్టర్లను వైద్య సిబ్బందిని నియమించడం జరుగుతుందన్నారు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ మానిటరింగ్ చేస్తున్నారని తెలిపారు రానున్న వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ప్రతి శుక్రవారం డ్రై డే గా ప్రభుత్వ అధికారులు పనిచేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి డైరెక్టర్లు లక్ష్మారెడ్డి మిండే శ్రీనివాస్ నాయకులు గంట బుచ్చ గౌడ్ చెన్నిబాబు బండారి బాల్ రెడ్డి పడిగల రవీందర్ జజ్జరి దేవేందర్ అనవేని రవి రోడ్డ రామచంద్రం వెంకటేష్ మూర్తి చెరుకు ఎల్లయ్య శ్రీకాంత్ రెడ్డి ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మన్‌కీ బాత్‌ను వీక్షించిన చేవెళ్ల బీజేపీ శ్రేణులు





**చేవెళ్ల, ప్రజాదర్బార్ :**

దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని మోదీ మన్ కీ బాత్ లో మాట్లాడిన 122వ ఎపిసోడ్‌ను చేవెళ్ల బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెలి అనంత్ రెడ్డి, డాక్టర్. మల్గారి వైభవ్ రెడ్డి,నాయకులు,కార్యకర్తలు ఆదివారం మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసార ఏర్పాట్లుచేసి వీక్షించారు. ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడుతూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశమంతా ఏకమైందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో సైన్యం చూపించిన ధైర్య సాహసాలకు ప్రతి భారతీయుడు గర్వపడుతున్నట్లు చెప్పారు. 122వ మన్ కీ బాత్ రేడియో కార్యక్రమంలో భాగంగా దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని మాట్లాడారన్నారు. నక్సలిజానికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగుతోందని ప్రధాని మన్? కీ బాత్‌లో తెలిపారన్నారు. మావోయిస్టుల హింసాత్మక చర్యలు క్రమంగా తగ్గుతున్నాయని, దంతెవాడ ఆపరేషన్‌లో జవాన్లు ఎంతో సాహసం చూపారని మోదీ కొనియాడారన్నారు.ఆపరేషన్ సిందూర్‌తో దేశ ప్రజలందరూ భావోద్వేగానికి గురయ్యారని తెలిపారన్నారు.ఉగ్రవాదానికి వ్యతిరకేంగా చేసే పోరాటంలో ఆపరేషన్? సిందూర్? కొత్త ఉత్సహాన్ని నింపిందని మన సైన్యం ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రతి భారతీయుడిని తల ఎత్తుకునేలా చేసింది. కచ్చితత్వంతో పీవోజేకేలోని ఉగ్రవాద క్యాంపులపై సైన్యం జరిపిన దాడులు అద్భుతమని మొత్తం దేశం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఏకమైందని ప్రధాని తెలిపారన్నారు. ఉగ్రవాదాన్ని అంతం చేయాలనేది ప్రతి భారతీయుడి సంకల్పని మన రోజువారీ జీవితంలో సాధ్యమైనంత వరకు దేశంలోనే తయారైన వస్తువులను వాడాలని,ఇది కేవలం ఆర్థిక ఆత్మ నిర్భరత కోసం మాత్రమే కాదని జాతి నిర్మాణంలో ఒక భావన లాంటిందని మోదీ అన్నారని స్పష్టం చేశారు.ఆపరేషన్ సిందూర్ కేవలం సైనిక చర్య మాత్రమే కాదని మన సంకల్పం, ధైర్యం, దేశభక్తితో నిండిన నవభారతానికి నిదర్శనమని అనేక కుటుంబాలు దీనిని తమ జీవితాల్లో భాగంగా చేసుకున్నారని, ఆపరేషన్? సిందూర్? సమయంలో పుట్టిన పిల్లలకు సిందూర్ అని పేరు పెట్టారని పేర్కొన్నట్లు తెలిపారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత అనేక నగరాలు, గ్రామాలు, పట్టణాల్లో తిరంగ యాత్రలు నిర్వహించారన్నారు. సివిల్ డిఫెన్స్ వాలంటీర్లుగా అనేక నగరాల నుంచి యువత ముందుకు వచ్చారని, కవితలు రాయడం, సంకల్ప గీతాలు పాడటం, పిల్లలు గొప్ప సందేశాలతో చిత్రాలను వేశారని ప్రధాని మోదీ తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అగ్రవర్ణ పేద విద్యార్థులకు EWS రిజర్వేషన్ ఒక వరం : అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**నిజామాబాద్ మే 25 : ప్రజా దర్బార్ ప్రతినిధి:**

ఆర్యవైశ్య అఫీషియల్స్ & ప్రొఫెషనల్ అసోసియేషన్ (AVOPA)జిల్లా శాఖ ఆధ్వర్యంలో మాణిక్ భవన్ స్కూల్ లో నిర్వహించిన ప్రతిభా పురస్కారం 2005 కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోదీ అగ్రవర్ణంలో ఉన్న పేద విద్యార్థుల ఉన్నత చదువులకు, ఉద్యోగ అవకాశాలకు ఉపయోగపడే విదంగా EWS రిజర్వేషన్ తీసుకురావడం గొప్ప చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. అగ్రవర్ణ కులాలలో పేద, మధ్యతరగతి విద్యార్థులు EWS రిజర్వేషన్ ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. ద్యార్థులు మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం, ఆరోగ్యం కోసం విద్యాతోపాటు క్రీడలు, యోగ, కళా సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా రాణించాలని సూచించారు. విద్యార్థులు ఈ రోజుల్లో ఎక్కువ సెల్ ఫోన్ కు బంధీలు అవుతున్నారని దాని ధ్వరా బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని అన్నారు ముఖ్యంగా తల్లి, తండ్రులు వీలైనంత వరకు పిల్లలను సెల్ ఫోన్ కు దూరంగా ఉంచాలని సూచించారు. అనంతరం పదోతరగతి, ఇంటర్మీడియట్, ఎంసెట్ లలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులను సన్మానించి మెడల్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ధన్ పాల్ శ్రీనివాస్, ఇంగు ప్రసాద్, రవీందర్, భోజ రాజు, చిరంజీవ రాజు, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదవారి కలల సాకారం

**లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు**

**మాజీ ఎంపిటిసి అరుణ వెంకట్ రెడ్డి**

**రాయికల్ గ్రామంలో**

**ఇండ్ల మంజూరు పత్రాలు**

**అందజేసిన గ్రామ**

**సీనియర్ కాంగ్రెస్ నాయకులు**

**హాజరైన మాజీ సర్పంచ్ కృష్ణయ్య,**

**కాంగ్రెస్ యువ నాయకులు**

**శ్రీనివాస్**



షాద్ నగర్ 25 మే (ప్రజాదర్బార్):- ఫరూఖ్ నగర్ మండలంలోని రాయికల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం మాజీ ఎంపిటిసి అరుణ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణయ్య,రాయికల్ శ్రీనివాస్ భూమి పూజ చేశారు. అనంతరం లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రాయికల్ శ్రీనివాస్ మాట్లాడుతూ పేదల సొంతింటి కల నేరవెర్చేందుకు ప్రజా ప్రభుత్వం ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తుందని స్పష్టం చేశారు..రాయికల్ గ్రామంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇళ్లు ఇవ్వాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని శ్రీనివాస్ తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాయికల్ గ్రామానికి ఒక్క డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కూడా ఇవ్వకుండా పేద ప్రజలకు అన్యాయం చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదల కలలు సాకారం అవుతున్నాయని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషితో మొదటి విడతలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలను మంజూరు చేశారని ఇంకా అనేక విడతల ద్వారా ఇండ్లు లేని పేదలకు ఇండ్లు మంజూరు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్వేత, కారోబర్ యాదయ్య, ఇందిరమ్మ కమిటీ మెంబర్ యశోదమ్మ, ఇందిరమ్మ కమిటీ మెంబర్ ఎర్రోళ్ల యాదయ్య, శేఖర్ రెడ్డి, పాండు గౌడ్, డీజే వేణు, డీజే శ్రీకాంత్, బాలు, నితిన్ యాదవ్, మండల ఎస్సీ సెల్ సెక్రెటరీ బ్యాగరి యాదయ్య, ప్రశాంత్, సందీప్, చాకలి సత్యం, రోహిత్ యాదవ్, నక్కల వినయ్ గౌడ్, రామకృష్ణ, విఠ్యాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిరుత దాడి మేకపోతు మృతి

**జనసంచారంలో పులి సంచారం**

**గత వారం రోజుల్లో చిరుత రెండవసారి దాడి**

**భయాందోళనలో ప్రజలు**

**జిల్లా స్థాయిల అధికారులు**

**వెంటనే స్పందించి తగు చర్య తీసుకోవాలి**

**మాజీ సర్పంచ్ కృష్ణయ్య**



**మహబూబ్‌నగర్, (ప్రజాదర్బార్),మే25:**
మహబూబ్‌నగర్ జిల్లా కొయిల్ కొండ కేంద్రం లొ రాత్రి సమయంలో గ్రామానికి చెందిన చాకలి కృష్ణయ్య ఇంటికి దగ్గర తన ఇంటి పరిసరాలలో చిరుత దాడి చేసి గుట్టల్లోకి తీసుకుని పోయిందని. జనసంచారం ఉంటే గ్రామంలో చిరుత దాడి చేయడం జనాల్లో భయాందోళన గురి అవుతున్నారు. గత పది రోజుల నుంచి గ్రామంలో చిరుత సంచరిస్తున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్టు స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. గత వారం రోజుల్లో చిరుత దాడికి లేగ దూడ, మరియు మేక పోతు మృతి చెందడతొ ఫారెస్ట్ అధికారులు ఎలాంటి చొరవ తీసుకోపోవడంపై ప్రజలు ఆందోళనకు గురవుతున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా స్థాయి అధికారులు స్పందించి తగు చర్య తీసుకుని స్థానికులు పేర్కొన్నారు. రాత్రి సమయంలో జన సంచారం ఉండే ప్రాంతాల్లో పులి సంచరించడంతో మనుషుల ప్రాణాలకు హాని ఉన్నట్టు అధికారులు, నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే పులిని బంధించి బాధ్యతలకు ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు ఆదరణ వ్యక్తం చేశారు.

# ఆసిఫాబాద్ ప్రెస్ క్లబ్ ప్రింట్ (మీడియా) అధ్యక్షుడిగా వేణుగోపాల్



**ఆసిఫాబాద్, ప్రజా దర్బార్:-**
ఆసిఫాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా వేణుగోపాల్ గెలుపొందారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రెస్ క్లబ్ కార్యాలయంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి పదవులకు గాను 8 మందితో కూడిన ఎన్నికల నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో క్లబ్ అధ్యక్షుడిగా ఆంధ్రజ్యోతి రిపోర్టర్ వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శిగా సాక్షి రిపోర్టర్ వారణాసి శ్రీనివాస్, కోశాధికారిగా ప్రజాపక్షం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కలకుంట్ల శ్రీధర్ లు గెలుపొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తామని, జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతామని ముక్తాకంఠంతో పేర్కొన్నారు. అనంతరం గెలుపొందిన క్లబ్ సభ్యులకు జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రెస్ క్లబ్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించిన ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులకు క్లబ్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు రామ్మోహన్, హనుమయ్య, సురేష్, అబ్దుల్ రెహమాన్, మహేష్, కృష్ణంరాజు, తారు, మీర్జా సలీంలతో పాటు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# రక్తదానం చేద్దాం - ప్రాణదాతలుగా నిలుపుదాం

**4కే ఫిట్నెస్ క్లబ్ నిర్వాహకులు**

**ఆషన్నగారి మధుకర్ రెడ్డి**




**షాద్ నగర్ మే 25(ప్రజాదర్బార్):-**
రక్తం కొరత కారణంగా ఎన్నో అమూల్యమైన ప్రాణాలు అర్ధాంతరంగా నశిస్తున్న పరిస్థితి చూస్తుంటే మనసు కలిచివేస్తోంది. అద్దం కొడతతో కీలక సమయాల్లో రక్తం అందక ఎందరో రోగులు బాధపడుతున్నారు. అలాంటి విషాద ఘటనలకు చెక్ పెట్టేందుకు, శాద్నగర్‌లోని 4కే ఫిట్నెస్ నిర్వాహకుడు మధుకర్ రెడ్డి ముందుకొచ్చారు.రంగారెడ్డి జిల్లా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి ఆధ్వర్యంలో, మెగా రక్తదాన శిబిరాన్ని షాద్నగర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యువత, ఫిట్నెస్ ప్రియులు, సామాజిక కార్యకర్తలు విస్తృతంగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మధుకర్ రెడ్డి మాట్లాడుతూ... రక్తదానం ద్వారా మనం ఒక ప్రాణాన్ని కాపాడగలుగుతాం. ప్రతి వ్యక్తి ఏడాదిలో కనీసం ఒక్కసారి రక్తం దానం చేయగలిగితే, రాష్ట్రంలో రక్త కొరత సమస్యకి స్థిర పరిష్కారం లభించవచ్చని పేర్కొన్నారు. ఈ శిబిరాన్ని చూసి పలువురు యువత ప్రేరణ పొందారని, 4కే ఫిట్నెస్ వంటి ఫిట్‌నెస్ సెంటర్లు ఇటువంటి సామాజిక బాధ్యత గల కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమని యువ నేత లక్ష్మణ్ కుమార్ ప్రశంసించారు.మంచి ఆరోగ్యం కంటే గొప్ప సేవ ప్రాణదానం లేదు.రక్తదానం చేసేందుకు ముందుకొచ్చిన ప్రతి ఒక్కరూ నిజమైన హీరోలే, అని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ రక్తదాన శిబిరం ద్వారా సేకరించిన యూనిట్లు తలసీమియా, రోడ్డు ప్రమాద బాధితులు, అత్యవసర శస్త్రచికిత్సలలో ఉన్న రోగులకు అందించనున్నారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనవారు రఘువీర్ రెడ్డి ముక్తేశ్వర వంశీ గౌడ్ వేణు గోపాల్ కోట భరత్ హాజిపల్లి నవీన్ కుర్వగడ్డ భాను మదుసుదన్ రెడ్డి ఉదయ్ గని పికెపి సాయి అజ్మీర్ రఫీక్ సాత్విక్ సురేష్ చరణ్ కృష్ణ మోహన్ సతీష్ తదితరులు పాల్గొనారు.

# మున్నూరు కాపు సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**ప్రజాదర్బార్/కరీంనగర్ :**
కరీంనగర్ బొమ్మకల్ లో ఆదివారం నిర్వహించిన శ్రీ రాజరాజేశ్వర మున్నూరు కాపు సంక్షేమ సంఘం నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇట్టి శ్రీ రాజరాజేశ్వర మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం అధ్యక్షులుగా కొండపల్లి సతీష్ పటేల్, జనరల్ సెక్రెటరీగా బొమ్మిడి శ్రీనివాస్ పటేల్, ట్రెజరర్ గా పొన్నాల సతీష్ పటేల్, ఉపాధ్యక్షులుగా మామిడి రవిందర్ పటేల్, బొమ్మిడి విజయకుమార్ పటేల్, చల్ల శ్రీనివాస్ పటేల్, పురాణం లక్ష్మీకాంతం పటేల్, గణసారి సత్యనారాయణ పటేల్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఈ కార్యక్రమంలో దేవరకొండ క్రాంతి కుమార్ పటేల్, కొండపల్లి వల్లభాయ్ పటేల్ ,చింతల హరిశంకర్ పటేల్, చల్ల వినోద్ పటేల్, చాడా శ్రీనివాస్ రెడ్డి పటేల్, బొమ్మెర అమర్ పటేల్, పొన్నాల శ్రావణ్ పటేల్, మామిడి కిరణ్ పటేల్, గణసారి ప్రసాద్ పటేల్, మామిడి రాజేందర్ పటేల్, చల్ల రాజశేఖర్ పటేల్, మామిడి సాయినాథ్ పటేల్, మామిడి హరీష్ పటేల్, చింతల సాయి ప్రసన్న పటేల్, గణసారి సాయి చరణ్ పటేల్ లతో పాటు సభ్యులు, కులస్తులు, తదిత రులు పాల్గొన్నారు.

## మాదిగ సేవ సమితి అధ్యక్షుడు
# గంగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమావేశం



**కామారెడ్డి జిల్లా ప్రజా దర్బార్ ప్రతినిధి**
మాదిగ సేవ సమితి అధ్యక్షుడు గంగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో వివిధ గ్రామాల నుండి విచ్చిసిన కమిటీ సభ్యులు కామారెడ్డి ఆర్ ఎం బీ గెస్ట్ హౌస్ లో కామారెడ్డి లో మార్పల్లి అరుణ్ గర్గుల్ చిట్టాపురం శంకర్ చిట్టాపురం గంగాధర్ కన్నాపూర్ దేమే రాజలింగం దప్పు రాజనర్సు శగా నవీన్ కర్రోల్ల సతీష్ నరసన్నపల్లి ఏలూరి బాలయ్య ఏలూరి రాజశేఖర్ బావనిపేట్ గంగని రాజేందర్ మార్కల్ సిందం మధుకర్ సింగరాయి పల్లె శివోల్లో శ్రీకాంత్ రామేశ్వర్ పల్లె తెడ్డు బాలరాజు కొత్తపల్లి సాయిలు తెడ్డు రవి కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది. కమిటీ సభ్యులు అందరూ కలసి గంగని శ్రీనివాస్ ఫౌండర్ అధ్యక్షులు గారికి సన్మానం చేయడం జరిగింది.

## పకీర తండా కూడలిలో
# ఐమాక్స్ లైట్ల ఏర్పాటు పట్ల హర్షం





**మాడుగుల మే 25 (ప్రజా దర్బార్)**
మండలంలోని పకీర తండా కూడలిలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నిధులనుంచి ఐమాక్స్ లైట్లు బిగించడం పట్ల గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ నరేందర్ నాయక్ తో పాటు గిరిజనులు హర్షం వ్యక్తం చేశారు. ఈ లైట్ల ఏర్పాటుకు సహకారం అందించిన తాజా మాజీ జెడ్పిటిసి గౌరవరం ప్రభాకర్ రెడ్డి కి మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధినాయకులకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు నరేందర్ నాయక్ చెప్పారు.

## మాన్ కీ బాత్ కార్యక్రమానికి
# వీక్షించిన బిజెపి నాయకులు




**పరిగి, మే 25(ప్రజాదర్బార్)**
వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండల పరిధిలోని అంతారం గ్రామ పంచాయతీ 117 బూత్ అధ్యక్షుడు మొగులయ్య నివాసంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రతి నెల చివరి ఆదివారం రోజున నిర్వహించే మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని బిజెపి మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వీక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, మండల ప్రధాన కార్యదర్శి పెరమాల వెంకటేష్, మండల ఉపాధ్యక్షుడు కొండ ఆంజనేయులు, బిజెపి నాయకులు వెంకటేష్, హన్మంతు, గోపాల్, జోగు హన్మయ్య, మహిపాల్ రెడ్డి, అశోక్, అంజిలయ్య, శ్రీకాంత్, మల్లేష్, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముత్తారంలో విరబూసిన మే పుష్పం



**ముత్రారం, మే25(ప్రజాదర్బార్)**
ముత్తారం మండలంలోని ముత్తారం గ్రామంలో విరబూసిన మే పుష్పం అందరిని ఆకట్టుకుంది. గ్రామానికి చెందిన కాసు తిరుపతి యాదవ్ ఇంట్లో గత 16 సంవత్సరాలుగా విరబూస్తున్న ఈ మే పుష్పం చూపరులను ఆకట్టు కుంటుంది. ప్రతి సంవత్సరము ఈ పుష్పం మే నెలలోనే విరబూస్తుంది. ఈ మే పుష్పాన్ని జాగ్రత్తగా 15 సంవత్సరాల తిరుపతి యాదవ్ కాపాడుతూ వస్తున్నారు. ఈ పుష్పం 16వ సంవత్సరం కూడా విరబుసింది.

## మ్యూజిక్ డైరెక్టర్ బీమ్స్‌కు
# పుట్టినరోజు శుభాకాంక్షలు ప్రముఖులు



**ఉప్పల్,: మే 25 (ప్రజా దర్బార్ ప్రతినిధి)**
ధమాకా,సంక్రాంతి సినిమా మ్యూజిక్ డైరెక్టర్ బీమ్స్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం గడ్డం రవికుమార్,హీరో నరేన్, వైవిరెడ్డి, కే రాజేష్,కృష్ణ, రవీందర్ రెడ్డి తదితరులు బీమ్స్ ను ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మ్యూజిక్ డైరెక్టర్ బీమ్స్ మరెన్నో పుట్టినరోజు జరుపుకొని మరెన్నో ఉత్తమ చిత్రాలు అందించాలని వారు అక్ష ఆకాంక్షించారు.

## గ్రామ పాలన అధికారుల ఎంపిక పరీక్ష ప్రశాంతం

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



**కామారెడ్డి జిల్లా ప్రజా దర్బార్ ప్రతినిధి**

ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో గ్రామ పాలన అధికారుల స్క్రీనింగ్ టెస్ట్ ను నిర్వహించడం జరిగింది. ఈ పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ పరీక్షలో 401 మంది అభ్యర్థులకు గాను 377 మంది హాజరయ్యారని, 24 మంది ఆబ్సెంట్ అయ్యారని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, కలెక్టరేట్ పరిపాలన అధికారి మసూద్ అహ్మద్ తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రామ పరిపాలన అధికారుల పరీక్ష

**152 మందికి గాను 140 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు**

**పరీక్ష తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, ఆర్డీవో నవీన్**



**(ప్రజాదర్బార్/ మహబూబునగర్)**

జిల్లాలో ఆదివారం నిర్వహించిన గ్రామ పాలన అధికారి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. జిల్లా కేంద్రంలోని చైతన్య హైస్కూల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రంలో పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించి హాజరు వివరాలు తెలుసుకున్నారు. గ్రామ పాలన అధికారి పరీక్షకు 152 మంది అభ్యర్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 140 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరైనట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తో పాటు రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, ఆర్డిఓ నవీన్, పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ మహమ్మద్ అహ్మద్ తదితరులు ఉన్నారు.

## నేడు(సోమవారం)లైసెన్సు సర్వేయర్లకు శిక్షణ కార్యక్రమం

**సోమవారం నాడు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించనున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించనున్న కలెక్టర్**

**ప్రజాదర్బార్/ మహబూబునగర్: మే 24**

భూ భారతి చట్టం అమలులో భాగంగా నియమించ నున్న లైసెన్సుడు సర్వేయర్లకు సోమవారం నాడు స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు తీసిన రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. శిక్షణ కార్యక్రమానికి లైసెన్సు సర్వేర్లు ఉదయం 9:30 గంటలకు హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు ఆపత్కాలంలో అండగా కాంగ్రెస్ పార్టీ

**అంత్యక్రియల కోసం 5వేల ఆర్థిక సహాయం అందజేత**

**కుల్కచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు**

**పరిగి, మే 25(ప్రజా దర్బార్)**

నిరుపేదల కుటుంబాలకు ఆపత్కాలంలో కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కుల్కచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు అన్నారు.ఆదివారం వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన కిన్నెర రాములమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి సూచన మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడ్డి సహకారంతో అంత్యక్రియలకు 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోళ్ళ భీమయ్య,జిల్లెల చంద్రయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సోమలింగం, పరిగి సోషల్ మీడియా కన్వీనర్ పి.భాస్కర్, యాదయ్య,మైసయ్య, రాజు,శివ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదవారి కలల సాకారం

**లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు**

**మాజీ ఎంపిటిసి అరుణ వెంకట్ రెడ్డి**

**హాజరైన మాజీ సర్పంచ్ కృష్ణయ్య, కాంగ్రెస్ యువ నాయకులు శ్రీనివాస్**

**షాద్ నగర్ 25 మే (ప్రజాదర్బార్):-**

ఫరూఖ్ నగర్ మండలంలోని రాయికల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం మాజీ ఎంపిటిసి అరుణ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణయ్య,రాయికల్ శ్రీనివాస్ భూమి పూజ చేశారు.అనంతరం లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా రాయికల్ శ్రీనివాస్ మాట్లాడుతూ పేదల సొంతింటి కల నేరవేర్చేందుకు ప్రజా ప్రభుత్వం ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తుందని స్పష్టం చేశారు..రాయికల్ గ్రామంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇళ్లు ఇవ్వాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని శ్రీనివాస్ తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాయికల్ గ్రామానికి ఒక్క డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కూడా ఇవ్వకుండా పేద ప్రజలకు అన్యాయం చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదల కలలు సాకారం అవుతున్నాయని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషితో మొదటి విడతలో అర్హులైన నిరు పేదలకు ఇందిరమ్మ గృహాలను మంజూరు చేశారని ఇంకా అనేక విడతల ద్వారా ఇండ్లు లేని పేదలకు ఇండ్లు మంజూరు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్వేత, కారోబర్ యాదయ్య, ఇందిరమ్మ కమిటీ మెంబర్ యశోదమ్మ, ఇందిరమ్మ కమిటీ మెంబర్ ఎర్రోళ్ల యాదయ్య, శేఖర్ రెడ్డి, పాండు గౌడ్, డీజే వేణు, డీజే శ్రీకాంత్, బాలు, నితిన్ యాదవ్, మండల ఎస్సీ సెల్ సెక్రెటరీ బ్యాగరి యాదయ్య, ప్రశాంత్, సందీప్, చాకలి సత్యం, రోహిత్ యాదవ్, నక్కల వినయ్ గౌడ్, రామకృష్ణ, విర్యాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ పాలన అధికారి పరీక్షలు ప్రశాంతం



**యాదాద్రి(భువనగిరి) మే 25 (ప్రజాదర్బార్)**

గ్రామ పాలన అధికారి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగినట్లు జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రం లోని రేణుక ఎల్లమ్మ దేవాలయం వెనక ఉన్న వెన్నెల కళాశాలలో ఏర్పాట్లు చేసిన గ్రామ పాలన అధికారి పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పాలన అధికారి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించినట్లు తెలియజేశారు.

ఈ పరీక్షకు 151 మంది కి గాను 12మంది ఆబ్సెంట్ కాగా, 139 మంది పరీక్షకు హాజరయ్యారయినట్లు పేర్కొన్నారు. అధికారుల సమన్వయంతో పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించినట్లు కలెక్టర్ వివరించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఆర్డీవో కృష్ణారెడ్డి, వెన్నెల కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## కరీంనగర్ జిల్లా రైతులకు జీలుగా, పెసరు, పచ్చి రొట్టె ఎరువు విత్తనాలు వెంటనే సరఫరా చేయాలి

**హుజురాబాద్ /ఇల్లంద కుంట ప్రతినిధి, మే 25 (ప్రజా దర్బార్)**



తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము. ఇల్లంతకుంట, ఆదివారం ఇల్లందకుంట మండల కేంద్రం లో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా ఖరీఫ్ సీసన్ లో రైతులకు పచ్చి రొట్టె విత్తనాలను సబ్సిడీ పై వెంటనే అందజేయాలనీ ఆయన డిమాండ్ చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే రైతులు అత్యధి కంగా వరి సాగు చేస్తున్నారని అన్నారు. పచ్చి రొట్టె ఎరువుగా వాడే జీలుగ, పెసరు, విత్తనాలు సబ్సిడీపై కొనుగోలు చేసి ప్రతి యేటా మే నెల రైతులకు సరైన సమయం అన్నారు.

ఈ సంవత్సరం రుతుపవనాలు ముందుగా వస్తున్నాయని వాతావరణ శాఖ పలుమార్లు సూచించి నప్పటికీ జూన్ నెల వస్తున్నా ఇప్పటివరకు పచ్చి రొట్టె విత్తనాలను రైతులకు సరఫరా చేయడంలో వ్యవసాయ శాఖ అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి కరీంనగర్ జిల్లాలో పచ్చి రొట్టె ఎరువుగా వాడే జీలుగ విత్తనాలను సత్వరమే సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం తరపున డిమాండ్ చేస్తున్నాం.

## నాగర్ కర్నూల్ పార్లమెంటరీ నియోజకవర్గంలో ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా!

**మేధావులతో స్వచ్ఛంద సంస్థలతో సర్వే**

**ఆమనగల్ మే 25 ప్రతినిధి ప్రజా దర్బార్ .**

రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలంలోని ఆకుతోటపల్లి గ్రామంలో నాగర్ కర్నూల్ జిల్లా పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి సర్వే నిర్వహించడం జరుగుతున్నది సర్వేలు ప్రతి ఇంటికి ఇంటింటికి వెళ్లి





ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేవని ప్రజల నుండి నేరుగా సమాధానాలు తీసుకొని రానివారికి అవసరమైనటువంటి పథకాలను రాయడం జరుగుచున్నది గ్రామంలో 10 టీములుగా వెళ్లి వారికి అవసరమై నటువంటి సమస్యలను నోట్ చేసుకొని వారి సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయం చేయడం జరుగుతున్నదని డాక్టర్ మల్లు రవి తెలిపారు సర్వే కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఇంచార్జ్ యుగంధర్ రెడ్డి మధుసూదన్ రెడ్డి కార్యక్రమం పట్టణ నాయకులు ఆమనగల్ గుర్రం కేశవులు కాంగ్రెస్ మండల నాయకులు జగన్ జగన్ మాజీ ఉపాధ్యక్షులు నిట్ట నారాయణ నాయకులు షఫీ శ్రీను నాయక్ కార్యక్రమంలో గ్రామ నాయకులు తన వంతు సహాయకరంగా కార్యకర్తలు నిరాశలో ఉన్నారు కావున కాంగ్రెస్ నాయకులు అందర్నీ కలుపుకొని పోవాలని గ్రామ నాయకుని పై బావలను తెలియజేయకపోవడం వలన పార్టీ అభివృద్ధికి పార్టీ శ్రేయస్సు మునుముందు ఎన్నికల్లో నష్టం జరుగుతుందని సర్వే మూల్యాంకం తెలియజేయునది

## వివాహ వేడుకలో పాల్గొన్న స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డా.. ఆంజనేయ గౌడ్

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 25 (ప్రజా దర్బార్):**

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ చౌరస్తాలోని ఏ జి ఆర్ ఫంక్షన్ హాల్ నందు కంచుపాడుమాజీ సర్పంచ్ శేషన్ గౌడ్ అన్న కుమారుడు గంగాధర్ గౌడ్, ఉ వెడ్స్ గొర్ల దొడ్డి మాజీ ఎంపీటీసీ వెంకట న్న గౌడ్ గారి కూతు రు సాత్విక ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డా. ఆంజనేయ గౌడ్ జడ్పీ మాజీ చైర్మన్ బండారు భాస్కర్ గద్వాల నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హను మంతు నాయుడు జోగులాంబ అమ్మవారి ఆలయ మాజీ చైర్మెన వి ప్రకాశ్ గౌడ్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్.కిషోర్ షేక్ పల్లి మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ యువజన విభాగం నాయకు లు మరియు డా.ఆంజనేయ గౌడ్ మిత్ర బృందం తదిత రులు పాల్గొన్నారు.



# కౌకూర్ వాంబే కాలనీలో విద్యుత్ పునరుద్ధరణ చరిత్రాత్మకం

**హర్షం వ్యక్తం చేసి మైనంపల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన స్థానికులు**

**అల్వాల్, మే 25 (ప్రజాదర్బార్) :** కౌకూర్ వాంబే కాలనీలో విద్యుత్ పునరుద్ధరణ చరిత్రాత్మక మైలురాయి అని, 80 కుటుంబాలకు విద్యుత్ సౌకర్యం కల్పించి, త్వరలో మరో 400 మీటర్లకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు సహకారంతో అనుమతి ఇవ్వడం జరిగిందని కాలనీవాసుల హర్షం వ్యక్తం చేసినట్లు కాంగ్రెస్ నాయకుడు తుడిమెళ్ల మల్లికార్జున్ తెలిపారు. ఆదివారం అల్వాల్ సర్కిల్ కౌకూరు భరత్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు చిత్రపటానికి మల్లికార్జున్ ఆధ్వర్యంలో కాలనీవాసులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్వాల్ సర్కిల్ లోని కౌకూర్ వాంబే కాలనీలో దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న విద్యుత్ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించిందని, 80 కుటుంబాలకు పైగా విద్యుత్ సౌకర్యం పునరుద్ధరించబడటంతో కాలనీలో పండుగ వాతావరణం నెలకొందని ఆయన స్పష్టం చేశారు. ఈ చారిత్రక మైలురాయిని చేరుకోవడంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చొరవతో స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ సహకారంతో పాటు స్థానిక సామాజిక కార్యకర్త, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుడిమెళ్ల మల్లికార్జున్ అవిశ్రాంత పోరాటం కీలక పాత్ర పోషించాయని కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేసారు. గతంలో అనేక సమస్యలతో సతమతమైన వాంబే కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి మల్లికార్జున్ నిరంతరం కృషి చేస్తూ, స్థానిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళడంతో ఆయన పట్టుదల, నిస్వార్థ సేవ ఫలితంగానే ఈరోజు 80 కుటుంబాలకు విద్యుత్ సరఫరా తిరిగి ప్రారంభమైందని కాలనీవాసులు చెబుతున్నారు. ఇది కాలనీవాసుల దశాబ్దాల కలను నిజం చేసిందని స్థానికులు సంతోషం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మైనంపల్లి హనుమంత్ రావు. కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్, తుడిమెళ్ల మల్లికార్జున్ లకు కృతజ్ఞతలు తెలిపారు. వాంబే కాలనీలో ఇకపై మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని కాలనీవాసులు ఆశాభావం వ్యక్తం చేశారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు.



అంతే కాకుండా త్వరలోనే మరో 400కి పైగా విద్యుత్ మీటర్లను అందించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని, దీంతో పాటు, కాలనీ నివాసితులకు అధికారిక చట్టబద్ధమైన స్థలాల కేటాయింపులు కూడా జరగనుందని పేర్కొన్నారు. మైనంపల్లి అంకితభావానికి కృతజ్ఞతాపూర్వకంగా కాలనీ నివాసితులు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానికులు వేణు గౌడ్, చందు, శివ, సిద్దయ్య, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# సామిల్ వ్యాపారి ప్రభాకర్ ఔదార్యం

**మున్సిపల్ సిబ్బందికి విందు భోజనం కొత్త బట్టల పంపిణీ**

**హుజురాబాద్/ హుజురాబాద్ ప్రతినిధి, మే 25 ( ప్రజా దర్బార్):** హుజురాబాద్: కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని ప్రతాపవాడకు చెందిన నవజీవన్ సామిల్ వ్యాపారి రావుల ప్రభాకర్ మున్సిపల్ సిబ్బంది సుమారు 150 మందికి పైగా విందు భోజనం పెట్టడంతో పాటు కొత్త బట్టలను అందజేసి తన ఔధార్యాన్ని చాటుకున్నాడు. వివరాలలోకి వెళితే ఇలా ఉన్నాయి. పట్టణానికి చెందిన సామిల్ వ్యాపారి రావుల ప్రభాకర్ - శ్రీమతి దంపతుల కుమారుడు రావుల నాగేంద్ర- తారల వివాహ రిసెప్షన్ ఆదివారం స్థానిక



వెంకటసాయి గార్డెన్ లో రంగ రంగ వైభవంగా నిర్వహించారు. ప్రభాకర్ శ్రీమతి దంపతులు కుమారుని వివాహాన్ని పురస్కరించుకొని హుజురాబాద్ మునిసిపల్ కార్మికులు 150 మందికి పైగా కుటుంబాలతో సహా ఆహ్వానించి పెళ్లి విందు భోజనం పెట్టడంతో పాటు మహిళలకు చీరలు, జాకెట్ పీసులు అందజేయగా పురుషులకు ప్యాంటు, షర్టు పీస్ లను అందజేశారు. వివాహానికి హాజరైన బంధుమిత్రులతో పాటు హుజురాబాద్ పట్టణానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు అందరూ అతిథుల చేతుల మీదుగా మున్సిపల్ సిబ్బందికి బట్టలను అందజేశారు.

పెళ్లి విందుకు ఆహ్వానించడమే ఎంతో భారంగా భావించే నేటి తరుణంలో ప్రభాకర్ తన కుమారుని వివాహాన్ని పురస్కరించుకొని కుమ్మరివాడ, ప్రతాప వాడ, ఫకీర్వాడ, శివాజీ నగర్, హనుమాన్ టెంపుల్ ఏరియా, వరంగల్ రోడ్ ఏరియా, విద్యానగర్ తదితర ప్రాంతాలకు చెందిన సుమారు రెండు వెయ్యిల మందికి పైగా ప్రజలను ఆహ్వానించి (పెళ్లి)విందు భోజనం ఏర్పాటు చేశారు. ప్రభాకర్ శ్రీమతి దంపతులు మున్సిపల్ సిబ్బందికి సుమారు 75 వేలకు పైగా విలువ చేసే బట్టలను పంపిణీ చేసి తమ ఔదార్యంను చాటుకున్నందుకు మున్సిపల్ సిబ్బంది కృతజ్ఞతలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు అభినందనలు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉద్యమంలో టీజేఎఫ్ కీలక పాత్ర



**కోదాడ,మే25(ప్రజాదర్బార్):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉద్యమంలో తెలంగాణ జర్నలిస్టుల ఫోరం కీలక పాత్ర పోషించిందని టి యు డబ్ల్యూ జె 143 జిల్లా ప్రధాన కార్యదర్శి నారపరాజు హరికిషన్ రావు, నియోజకవర్గ అధ్యక్షుడు వంగవీటి శ్రీనివాసరావు పేర్కొన్నారు.ఆదివారం కోదాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ నెల 31న హైదరాబాదులో నిర్వహించనున్న టీజేఎఫ్ రజితోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఆకాంక్షిస్తూ పోస్టర్ విడుదల చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. టీజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం నారాయణ నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు రాష్ట్ర సాధన కోసం ఉద్యమించారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం బలహీనమైన ప్రతి సందర్భంలోనూ టీజేఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను సజీవంగా ఉంచేందుకు సముచిత పాత్ర పోషించింది అన్నారు.. రాష్ట్ర ఆవిర్భావం కోసం అన్ని పార్టీలను ఏకతాటిపైకి తెచ్చి న ఘనత టీజేఎఫ్ కు దక్కుతుందన్నారు.. రజితొచ్చా వేడుకలను విజయవంతం చేయాలని వారు జర్నలిస్టులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోటీయూడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంక వెంకటరత్నం, యూనియన్ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొలిచలం నరేష్, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలపాటి సురేష్ ,రూరల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జూలూరి వీరభద్రం అనంతగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిమెట్ల రామకృష్ణ శివదాసు శ్రీహరి, నాయిని మల్లయ్య, ఆలూరి చరణ్ ,వేజెండ్ల శివనాగు, తునిగర్ సైదులు, నేలమరి శ్రీకాంత్, చలిగంటి రంగా, శ్రీరామ్ రవికుమార్ ,గంగిరెడ్డి అశోక్ రెడ్డి, గడ్డం అంజి అమరబోయిన వీరబాబు ఉన్నారు.

# రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలుపు తథ్యం

**బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు యస్.రామచంద్రారెడ్డి**

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 25 (ప్రజా దర్బార్):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం చర్ల గార్లపాడు గ్రామం లో మండలం బీజేపీ అధ్యక్షులు తిరుప తిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి విచ్చేసి మాట్లాడుతూ కేద్రం లో మోడీ జీనా యకత్వం లో భారత్ శరవేగంగా దూసుకెలుతుందని పటిష్ట భద్రత, గ్రామపంచాయతీలు, మునిసిపల్ లు,మండలాలు, జిల్లా లు అన్ని రంగాలకు ప్రధాని మోడీ గారు భారీగా నిధులు ఇచ్చి శరవేగంగా అభివృద్ధి కి బీజం పడినది అదేవిదంగా జిల్లా లో పాలమూరు ఎంపీ, బీజేపీ జాతీయ ఉప అధ్యక్షురాలు డీకే అరుణమ్మ నాయక త్వం లో స్థానిక ఎన్నిక లలో భారీవిజ యం తథ్యం అని అన్నారు. సమావేశం అనంతరం ప్రధాని మోడీజీ నిర్వహిస్తున్న మన్ కి బాత్ చూసి మేకిన్ ఇండియా స్వచ్ఛ భారత్, యోగ, డ్రోన్ స్ప్రే, పేపర్ రీసైకిల్ తదితర విషయాలు గురించి తెలుసుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమం లో రెడ్డెప్ప, రంగస్వామి, శివప్రసాద్, ప్రభాకర్ రెడ్డి, శ్రీను, లక్ష్మణ్ గౌడ్, బలరాముడు, వసంత్, తాటికుంట నర్సింహా, లక్ష్మణ్, లోకరాజ్, విజయ్ గౌడ్, నాగరాజు, భాస్కర్ గౌడ్, డబ్బా రామన్ గౌడ్, లడ్డు రాముడు, శివ కుమార్, వీరేష్ గౌడ్, ఆనంద్ గౌడ్, అరవింద్, నాగరాజు గౌడ్, అభినందన్ గౌడ్, రామకృష్ణ, భాగ్యమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.



# దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న గోలి పింగల్ రెడ్డి



**యాదాద్రి(బీబీనగర్) మే 25 (ప్రజాదర్బార్)** బీబీనగర్ మండల పరిధిలోని మొగ్దుంపల్లి గ్రామానికి చెందిన పలుగుల శ్రీనివాస్, పలుగుల పవన్ ల మాతృమూర్తి పలుగుల వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఆదివారం నిర్వహించిన వారి దశదినకర్మ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి పాల్గొని నివాళు లర్పించారు.

ఈ కార్యక్రమంలో కాసుల సత్యనారాయణ, సన్నిబోయిన ప్రసాద్, వవల్దాస్ వీరేశం, ఎర్రబోతు శ్రీనివాస్, నాంపల్లి ముత్యాలు, కాసుల రఘునందన్ గౌడ్, ఎండి మోయిన్, తుమ్మల నరసింహారెడ్డి పాల్గొన్నారు.

# బెల్లి లలిత వర్ధంతిని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలి

**సోము రమేష్**



**యాదాద్రి(బీబీనగర్) మే 25 (ప్రజాదర్బార్)** తెలంగాణ మలిదశ ఉద్యమ వీర వనిత బెల్లి లలిత 26వ వర్ధంతి నీ రాష్ట్రవ్యాప్తంగా గ్రామ మండలాలలో ప్రతి మండల, పట్టణ, గ్రామ కేంద్రాలలో నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా గొర్రెల కాపర్ల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సోము రమేష్ కురుమ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ మలి దశ తెలంగాణ రాష్ట్ర సాధన అవశ్యకత గురించి వివరిస్తూ తెలంగాణ జిల్లాలో పలు సభలపై తన కోకిల స్వరంతో పాటలు పాడి జనాన్ని ఉర్రూతలూగించిన బెల్లి లలితక్క ప్రజలను చైతన్యవంతలను చేశారని అన్నారు. తెలంగాణ సమాజం పట్ల సీమాంధ్ర పాలకుల వివక్షను ఎండగడుతూ, బెల్లి లలిత తన ఆటపాటల ద్వారా జనాన్ని జాగృతం చేస్తూ, తెలంగాణ ఉద్యమానికి ఎంతో కృషి చేశారని, ఈ నెల 26 న బెల్లి లలిత వర్ధంతిని గ్రామాల్లో, పట్టణాల్లో, మండలాల్లో నిర్వహించి నివాళులర్పించాలని కోరారు.

# నేడు డయల్ యువర్ డిఎం



**కోదాడ,మే 25(ప్రజాదర్బార్):** ఆర్టీసీ ప్రయాణికులకు మెరుగైన సేవలందించేందుకు సోమవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కోదాడ డిపో మేనేజర్ బి. శ్రీనివాసరావు తెలిపారు. ప్రయాణికులు తమ సూచనలు, సలహాలు తెలియజేయడానికి 99592 26307 నంబర్ కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. ప్రయాణానికి ఆర్టీసీ బస్సులే ఉత్తమమని ఆయన చెప్పారు.

# మాన్ కీ బాత్ వీక్షించిన ఎంపీ డీకే అరుణమ్మ,బిజెపి నాయకులు




**నారాయణపేట జిల్లా ప్రతినిధి,మే 25,ప్రజా దర్బార్:** మరికల్ మండల కేంద్రంలో నరేంద్ర మోదీ మాన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్న ఎంపీ డీకే అరుణమ్మ,బిజెపి నాయకులు లైవ్ లో వీక్షించారు.ఎంపీ డీకే అరుణమ్మ మాట్లాడుతూ పహల్గామ్ దాడి తర్వాత ఉగ్రవాదులపై ప్రతీకార దాడి చేయడంతో భారత్ సైన్యానికి మద్దతుగా తిరంగా యాత్ర నిర్వహించమని ఎంపి డీకే అరుణ అన్నారు.ఉగ్రవాదులను అణచి వేయడంలో సైన్యానికి దేశ ప్రజల మద్దతు సంపూర్ణంగా లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్,రాష్ట్ర క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు నాగు రావ్ మామాజీ,రతన్ పాండు రెడ్డి, మండల నాయకులు,బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాగిలో ఘనంగా బోనాల పండుగ

**బోనాల ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే**



**నిజాంసాగర్ (జుక్కల్) మే 25, ప్రజాదర్బార్:** నిజాంసాగర్ మండలం మాగి గ్రామంలో నల్ల పోచమ్మ, ముత్యాల పోచమ్మ,ఎల్లమ్మ ఆలయాలకు బోనాల పండుగ ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని గ్రామ దేవతలకు బోనాల పండుగను మహిళలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. బోనాల ఉత్సవాల్లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. జుక్కల్ నియోజకవర్గ ప్రజలందరి చల్లగా చూడాలని, అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి,ఏలే మల్లికార్జున్, నాయకులు గుర్రపు శ్రీనివాస్ పటేల్, అజయ్ రెడ్డి,రాము రాథోడ్, ప్రజా పండరి,గంగి రమేష్, ఆకాష్, కాశయ్య, రాజారాం పాల్గొన్నారు.



ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
MONDAY, 26 MAY 2025

## ప్రతి ఒక్క రెవెన్యూ
# సమస్యను పరిష్కరిస్తాం

**నూతన ఎమ్మార్వో వెంకన్న**



ప్రజాదర్బార్,మోతె, మే 24
మండలంలో రెవెన్యు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతన తహశీల్దార్ యం వెంకన్న తెలిపారు. శనివారం మోతె తహశీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టి మాట్లాడారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఎమ్మార్వోకి గత తహశీల్దార్ శ్రీకాంత్, కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే
# కఠిన చర్యలు

**భ్రూణ హత్యల నివారణకు సంబంధిత సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలి**

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్.**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి (కొమ్మనబోయిన యాకయ్య) మే 24 (ప్రజాదర్బార్):**
లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన స్కానింగ్ సెంటర్ లపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా సీజ్ చేయడం జరుగుతుందని.. గ్రామాలలోని వైద్య సిబ్బంది ప్రోనహక్కల నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలని.. దానితోపాటు ఆడపిల్లల నిష్పత్తి బాగా తగ్గిపోతుందని దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ సంబంధిత వైద్యాధికారులు వైద్య సిబ్బందిని ఆదేశించారు శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డిస్ట్రిక్ట్ లెవెల్ కోఆర్డినేషన్ కమిటీ మీటింగ్, మెడికల్ టర్మినేషన్ ప్రెగ్నెన్సీ, పి.సి. పి.ఎన్.డి.టి ఆక్ట్ ల పై సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో ఫిమేల్ లింగ నిష్పత్తి తక్కువగా ఉందని, అబార్షన్స్ రేట్ ఎక్కువగా ఉందని, ఎక్కడైతే ఫిమేల్ లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాలలో ప్రజల్లో అవగాహన కల్పిస్తామని, ఆరోగ్య సిబ్బంది ఎక్కడైనా ఏ హాస్పిటల్లో నైనా అబార్షన్స్ జరిగితే చెప్పాలని, ఎంటిపి ఆక్ట్ ప్రకారం వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు డాక్టర్ జగదీశ్వర్ పీడియాట్రిషన్, నగేష్, గవర్నమెంట్ ప్లీడర్, డాక్టర్.మీనాక్షి గైనకాలజిస్ట్, సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ డాక్టర్ నాగవని , ఐసిడిఎస్ సూపర్వైజర్ వాహిని, కౌన్సిలర్ రమేష్, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ వెంకటేష్, ఆరోగ్య విద్యా బోధకులు కేవీ రాజు, హెచ్ ఈ ఓ లోక్య, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, అరుణ్, మనోహర్ ఎల్. డి కంప్యూటర్స్, సిసి అనిల్ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

# అల్పపీడన ప్రభావం

**3 రోజుల పాటు తెలంగాణకు వర్ష సూచన**

**హైదరాబాద్, మే 24 (ప్రజాదర్బార్):**
నైరుతి రుతుపవనాలు ఇవాళ దేశంలోని పలు ప్రాంతాలకు విస్తరించాయి. పశ్చిమ మధ్య, తూర్పు మధ్య అరేబియా సముద్రంతో పాటు కొన్ని ప్రాంతాలకు, కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలకు, గోవా అంతటా, మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాలు, పశ్చిమ మధ్య, ఉత్తర బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాలు, మిజోరాంలోని కొన్ని ప్రాంతాలు, మణిపూర్, నాగాలాండ్‌లోని కొన్ని ప్రాంతాలకు నైరుతి రుతుపవనాలకు విస్తరించాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. మరఠ్వాడ, ఉత్తర అంతర్గత కర్ణాటక వద్ద ఉన్న అల్పపీడనం ఇవాళ ఐఎస్‌టీ వద్ద కొనసాగుతోందని పేర్కొంది.

ఇది రాబోయే 24 గంటల్లో నెమ్మదిగా తూర్పు వైపునకు కదిలి క్రమంగా బలహీనపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ సంచాలకులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. దీని ప్రభావంతో రాగల మూడు రోజులు తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. ఈ మూడు రోజులు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడా కురిసే అవకాశం ఉందని వివరించారు.



# ప్రశాంతంగా ముగిసిన గ్రామ పాలన అధికారి పరీక్ష

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్ జిల్లాప్రతినిధి, మే 25(ప్రజాదర్బార్)**
గ్రామా పాలన అధికారి పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ఆదివారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో





గ్రామ పాలన అధికారి పరీక్ష ను నిర్వహించడం జరిగింది. ఇట్టి పరీక్షకు 150 మంది అభ్యర్థులకు గాను 143 మంది అభ్యర్థులు గ్రామ పాలన అధికారి పరీక్షకు హాజరు కావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ముందుగా జిల్లా కలెక్టర్ ప్రశ్నపత్రాలను సంబంధిత అధికారుల సమక్షంలో సీల్ ఓపెన్ చేశారు.



కలెక్టర్ తో పాటు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, ఆర్ డి ఓ వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, ఈ-సెక్షన్ సూపరింటెండెంట్ నేహామత్ అలీలు పాల్గొన్నారు.

# నూతన దేవాలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన గోలి పింగల్ రెడ్డి

**యాదాద్రి(బీబీనగర్) మే 25 (ప్రజాదర్బార్)**
బీబీనగర్ మండల పరిధిలోని కొండమడుగు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి సహకారంతో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ఆదివారం భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ గాండ్ల బాలరాజ్, మాజీ జెడ్పిటిసి భాషబోయిన పెంటయ్య ముదిరాజ్, తాజా మాజీ సర్పంచ్ కడెం లత రాజేష్ బాబు, మాజీ ఉప సర్పంచ్ రంగ కృష్ణవేణి గోపాల్ గౌడ్, మాజీ సర్పంచ్ శివగల్ల ఇస్తారి, సింగిల్ విండో మాజీ చైర్మన్ వాకిటి సంజీవ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు దేశం ముత్యాలు గౌడ్, కడెం చంద్రశేఖర్, మాజీ ఉపసర్పంచులు కడెం సాయిలు, కనకబోయిన గోపాల్, మాజీ దేవస్థాన కమిటీ చైర్మన్లు గార్లపాటి కృష్ణమూర్తి, జల్లి అంజయ్య, దేశం



శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు గౌడ్, బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ చీర అయిలయ్య, హైస్కూల్ మాజీ చైర్మన్ కనకబోయిన రాజమల్లేష్, మాజీ వార్డు సభ్యులు చింతల సుదర్శన్ రెడ్డి, రామిడి ఎల్లారెడ్డి, పెంటబోయిన రాము, పంజాల రమేష్ గౌడ్, కడెం జంగయ్య, భాషబోయిన రమేష్, కడెం ఉమాదేవి పాండురంగం, దేశం శ్రీకాంత్ గౌడ్, ఆలయ అర్చకులు నేరాళ్లపల్లి ఆంజనేయ శర్మ, సురేష్ శర్మ, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# భవిష్యత్తుకు ఉపయోగపడే విద్యను అందించాలి

**మండల విద్యాధికారి మల్లేశం**

**మోమిన్ పేట మే 24 ప్రజా దర్బార్.**
భవిష్యత్తుకు ఉపయోగపడే విద్యను అందించాలని మండల విద్యాధికారి మల్లేశం తెలిపారు. ఎఫ్ ఎల్ ఎన్ 5 రోజుల ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఉపాధ్యాయులకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 5 రోజుల శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొందిన శిక్షణతో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థిని, విద్యార్థులకు భవిష్యత్తుకు ఉపయోగపడే విధంగా విద్యను అందివ్వాలని ఆయన సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు





ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగేలా విద్యార్థులకు విద్యను అందించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆయా సబ్జెక్టుల్లో సాధించాల్సిన సామర్థ్యం, నైపుణ్యాలతో విద్యను బోధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మితోపాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, టీచర్లు పాల్గొన్నారు.

# తిరంగా యాత్రను విజయవంతం చేద్దాం

**భారత సాయుధ దళాలను గౌరవిద్దాం**




**మర్పల్లి మే 25. ప్రజా దర్బార్.**
వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలో నేడు అనగా మే 26వ తేదీ. 2025. సోమవారం నాడు తిరంగా యాత్రను విజయవంతం చేసి, భారత సాయుధ దళాలను గౌరవిద్దామని మర్పల్లి గ్రామ హిందూ బంధువులు పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్లో పహల్గాం గ్రదాడి అనంతరం మన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆపరేషన్ సింధూర్ నిర్వహించి, ఉగ్రవాదులను మట్టుపెట్టిన సందర్భంగా ఆపరేషన్ సింధూర్ భారత సాయుధ దళాల గౌరవ సూచకంగా ఈ తిరంగాయాత్రను సోమవారం నాడు ఉదయం 9 గంటలకు మర్పల్లి మండల కేంద్రంలోని బసవేశ్వర విగ్రహం నుండి కొత్త బస్టాండ్ మీదుగా ప్రారంభించి పాత బస్టాండ్ వద్ద గల బి ఆర్. అంబేద్కర్ విగ్రహం దగ్గర ముగుస్తుందని మర్పల్లి గ్రామ పెద్దలు తెలిపారు.

కావున మర్పల్లి మండలంలోని అన్ని గ్రామాల నుండి దేశభక్తులు, యువజన సంఘాల నాయకులు, యువకులు, మాజీ సైనికులు, వ్యాపారస్తులు ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా తిరంగా జండాలతో పాల్గొని ఈ తిరంగా యాత్రను విజయవంతం చేయాలని మర్పల్లి గ్రామ పెద్దలు కోరారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన
# మర్పల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి

**మర్పల్లి. మే 25. ప్రజా దర్బార్.**
వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం లోని కోట మర్పల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడైన బోయిని పాండు చిన్న కుమారుడు విజయ కుమార్ అనే వ్యక్తి శనివారం నాడు సాయంత్రం రైలు కింద పడి మృతి చెందాడు. పెట్టి విషయం తెలుసుకున్న మర్పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాద్రిగ. శ్రీకాంత్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, మృతుని అంత్యక్రియల నిమిత్తం 5000 రూపాయలు ఆర్థిక సహాయంగా పంపగా కోట మర్పల్లి గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏ. ప్రతాపరెడ్డి, ఎస్. రఘుపతి రెడ్డిలు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి శ్రీకాంత్ రెడ్డి పంపించిన ఐదువేల రూపాయలు అందజేశారు.



ఈ కార్యక్రమం లో మర్పల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బి. రాచ్చయ్య, నర్సింలు, జైహింద్ రెడ్డి, రమేష్ గౌడ్, పాషామియా, కిష్టయ్య, నజీర్ మియా, బి. రవి, మస్తాన్, కరీం, ఎం. నరసింహారెడ్డి, ఏ. నరసింహా రెడ్డి, భీమన్న, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు. మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన శ్రీకాంత్ రెడ్డి కి ఆ గ్రామ నాయకులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# కవిత లేఖ.. కేసీఆర్‌తో కేటీఆర్ భేటీ

**సిద్దిపేట, మే 25. ప్రజా దర్బార్.**
భారాస అధినేత కేసీఆర్‌తో ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ భేటీ అయ్యారు. సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి ప్రత్యేకంగా కలిశారు. ఎమ్మెల్సీ కవిత లేఖ, అనంతర వ్యాఖ్యలు, సంబంధిత పరిణామాలు, రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ రెండో తేదీన నిర్వహించబోయే కార్యక్రమాలపై చర్చించనున్నట్లు సమాచారం. ఇటీవల కేసీఆర్‌కు, ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ కవిత అంతర్గతంగా లేఖ రాసిన సంగతి తెలిసిందే. ఆ లేఖ బహిర్గతం కావడం, ఆ తర్వాత ఆమె మీడియాతో మాట్లాడుతూ ‘ కేసీఆర్ దేవుడు.. కానీ, ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయి’ అంటూ వ్యాఖ్యానించడం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమైంది.



ఈ నేపథ్యంలోనే కేసీఆర్, కేటీఆర్ భేటీ అయినట్లు సమాచారం. జూన్ 1న అమెరికా లోని ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు కేటీఆర్ ఈ నెల 28న వెళ్ల నున్నారు. ఈలోగా పార్టీ పరంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకల నిర్వహణపై కార్యాచరణ రూపొందించేందుకు వీలుగా కేసీఆర్‌తో ఆయన చర్చించే అవకాశముంది.

Publisher, Printer, Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad-39
Medchal Malkajgiri District, Telangana State., RNI No. 52925/94, EDITOR : GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax : 040-27201814, Cell: 9440391525, E-mail : prajadarbar94@gmail.com